


రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# అమ్మా సల్లంగా చూడు అమ్మోరు తల్లి...

## -కనుల పండువగా రెగొండిలో ఊరడమ్మ జాతర

**పెద్దేముల్, జనవరి 27, ప్రభాతవార్త:** అమ్మా ఊరు వాడ సల్లంగా చూడు అమ్మోరు తల్లి అంటు గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దేముల్ మండలంలోని రెగొండిలో శుక్రవారం ఊరడమ్మ జాతరను కన్నుల పండువగా నిర్వహించారు. ఊరడమ్మ జాతర సందర్బంగా అమ్మవారి ఆలయానికి రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరెగింపుగా వెళ్ళి ఆలయ ప్రదక్షిణలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు మొక్కుకున్నారు. పిల్లపాపలను సల్లంగా చూసి పాడిపంట లు సమృద్దిగా పండాలని అమ్మవారికి వేడుకున్నారు.డప్పు డోలు వాయిద్యాల చప్పుళ్ళకు శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. పోతురాజు చేసిన విన్యాసాలు, ఏర్పులసాణి వినిపించిన భవిష్యవాణి అందరిని ఆకట్టుకున్నాయి. జాతర సందర్బంగా బందువుల రాకతో ఇళ్ళన్ని కళకళలాడుతు రెగొండిలో పండుగ వాతవరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హైదర్, గ్రామపెద్దలు సంజయ్యగౌడ్, కూరయాదయ్య, పి.బందెప్ప.డి,చంద్రప్ప, ఎస్.పాపయ్య, జె.బందెయ్య, టి.మహేష్, కె.వెంకటయ్య, మల్లేష్‌గౌడ్, పి.వెంకటయ్య, కే.సాయులు, బి,వెంకటయ్య, టి.వెంకటయ్య, నీరటి పాండు, కూరటి భీమయ్య, బి.శ్రీనివాస్, డి.శ్రీనివాస్, కూర మల్లేష్,కోనేరు అనంతయ్య,కోనేరు మానెయ్య తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో ఊరెగింపుగా వెళుతున్న మహిళలు

# వరుస సెలవులతో ఖాతాదారులకు ఇక్కట్లు

## -వేధిస్తున్న ఆన్‌లైన్, సర్వర్ సమస్య

**యాచారం, జనవరి 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నక్కర్త మేడిపల్లి ఇండియన్ బ్యాంకు సర్వర్ రాకపోవడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్బంగా బ్యాంకు సెలవు ఉండడంతో శుక్రవారం ఖాతాదారులు పెద్ద సంఖ్యలో లావాదేవీల కోసం బ్యాంకుకు వచ్చారు. సాంకేతిక సమస్య కారణంగా సర్వర్ రాకపోవడంతో కార్యాలయ పనులు, లావాదేవీలు స్తంభించిపోయాయి. నేడు నాలుగవ శనివారం, తరువాత ఆదివారం సెలవులు రావడంతో ఖాతాదారుల ఇబ్బందులు అధికమవుతున్నాయి. శుక్రవారం సర్వర్ రాకపోవడంతో ఉదయం నుండి సాయంత్రం వరకు ఖాతాదారులు, డ్వాక్రా గ్రూప్ మహిళలు బ్యాంకు వద్ద పడిగాపులు కాశారు. ఈ విషయమై బ్యాంకు అధికారులు స్పందించి ఖాతాదారులకు ఇబ్బందులు కలగకుండా మరోసారి సమస్య పునరావృతం కాకుండా చూడాలని ఖాతాదారులు కోరుతునా న్నరు.



బ్యాంకు ముందు పడిగాపులు కాస్తున్న ఖాతాదారులు

# భార్యపై హత్యాయత్నానికి పాల్పడిన భర్తకు జైలు శిక్ష

**మేడ్చల్, జనవరి 27, ప్రభాతవార్త :** భార్యను వేదింపులకు గురిచేసి ఆమెపై హత్య యత్నానికి పాల్పడినందుకు గాను భర్తకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 100 ల జరిమాన వేడ్చల్ కోర్టు తీర్పు వెలువరించింది. వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండల పరిధిలోని దేవర్ యాంజాల్‌కు చెందిన సలీం తన భార్య జరీనా బేగంను 2008వ సంత్సరంలో పెండ్లి చేసుకుని జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా వీరికి ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. పెండ్లి సమయంలో కట్న కానుకలు ఇచ్చినా కూడ ఆమెను మానసికంగా నిత్యం వేదిస్తూ కట్నం తీసుకురావాలని హింసించసాగాడు. కాగా 2001 వ సంవత్సరం మార్చి 31వ తేదీన రాత్రి సలీం మద్యం సేవించి కట్నం విషయంలో భార్యతో గొడువపడి ఆమెపై దాడి చేసి ఆమె కడుపులో కూరగాయలు కోసే కత్తితో పొడిచాడు. ఈ క్రమంలో భర్త చేసిన దాడికి గాను ఆమె సమీప పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అతనిపై కేసు నమోదు చేసి పోలీసులు విచారణ జరిపి సలీం కోర్టుకు తరలించారు. విచారణ చేపట్టిన మేడ్చల్ కోర్టు న్యాయమూర్తి బి రమేష్ గురువారం సలీంకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, వంద రూపాయల జరిమాన విదిస్తూ తీర్పు తీర్పు ఇచ్చారు.

# కొడంగల్‌లో ఏం జరుగుతుంది.. ?

- మాజీ ఎమ్మెల్యేతో పీసీసీ చీఫ్ భేటీ
- ఇక్కడ నుంచే రేవంత్ పోటీకి రెడీ
- త్వరలో మాతృపార్టీలోకి 'దొరలు'??

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

రాజకీయాల్లో శాశ్వత మిత్రులుండరు.. శాశ్వత శత్రువులుండరని ఓ సినిమాలో డైలాగ్ గుర్తుకు వస్తుంది. ఐదు దశాబ్దాల పాటు కొడంగల్ నియోజకవర్గాన్ని శాసించిన దొరలు మళ్లీ మాతృపార్టీ కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు మార్గం సుగమం అయింది. కొంతకాలంగా టీఆర్ఎస్‌లో చేరి.. బీఆర్ఎస్‌లో తగిన గుర్తింపు లభించడం లేదని, మూడేండ్ల క్రితం జరిగిన డీసీసీబీ ఎన్నికల తర్వాత దొరలు క్రమంగా పార్టీకి దూరం అయ్యారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల వైఎస్ షర్మిలతో భేటీ.. తాజాగా ఇవాళ తెలంగాణ కాంగ్రెస్ బాస్ రేవంత్‌రెడ్డితో సన్మానం వంటి పరిణామాలు చూస్తుంటే కొడంగల్ రాజకీయాల్లో పెను మార్పులు జరగనున్నాయి. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి దొర, ఆయన కుమారుడు మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డిని రేవంత్‌రెడ్డి కలిసి సత్కరించడం రాజకీయ దుమారం రేపింది. ఒకప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాలోకి వచ్చే కొడంగల్ నియోజకవర్గం ప్రస్తుతం వికారాబాద్ జిల్లాలో విలీనమైంది. అందులో కోస్గి, మద్దూరు మండలాలు ఇప్పటికీ నారాయణపేట జిల్లాలోనే ఉన్నాయి. కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్ మండలాలు వికారాబాద్ జిల్లాలో ఉన్నాయి. కొడంగల్ ఘడీలో ఉండే గురునాథ్‌రెడ్డి 10 సార్లు శాసనసభకు పోటీ చేయగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. దొరకు ప్రత్యర్థిగా నందారం వెంకటయ్య ఐదుసార్లు, ఆయన మరణాంతరం తనయుడు నందారం సూర్యనారాయణ గుప్తా ఒక దఫా విజయం సాధించారు. సూర్యనారాయణ మరణాంతరం కొంత గ్యాప్ తర్వాత టీడీపీ తరపున 2009, 2014 ఎన్నికల్లో కొడంగల్ నుంచి రేవంత్‌రెడ్డి అనూహ్యంగా గెలుపొందారు. అయితే, 2018 లో జరిగిన ఎన్నికల్లో ఊహించని రీతిలో రేవంత్‌కు హ్యాట్రిక్ అవకాశం ఇవ్వకుండా కొడంగల్ ప్రజలు టీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపించారు. అప్పటికే గురునాథ్‌రెడ్డి, ఆయన కుటుంబీకులు టీఆర్ఎస్‌లో చేరిన నరేందర్ విజయంలో కీలక భూమిక నిర్వహించారు. మంత్రి కేటీఆర్ కొడంగల్‌ను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఓటమి చెందిన రేవంత్‌రెడ్డి మల్కాజిగిరీ పార్లమెంటు స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. పీసీసీ అధ్యక్ష పదవి దక్కించుకున్న రేవంత్ కొంతమంది సీనియర్లను పక్కనబెట్టినా పార్టీకి పనికి వచ్చే వారికి సముచిత స్థానం ఇస్తున్నారు. పార్టీని వీడి ఇతర పార్టీల్లోకి వెళ్లిన వారిని తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. డీసీసీబీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ జిల్లా చైర్మన్ పదవి ఇస్తామని గురునాథ్‌రెడ్డికి సీఎం కేసీఆర్ ఆశ కల్పించినా చివరి నిమిషంలో మరో అభ్యర్థికి కట్టబెట్టారు. దాంతో గురునాథ్‌రెడ్డి కొడంగల్ పీఏసీఎస్ పదవికి రాజీనామా చేశారు. అప్పటి నుంచి ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పావులు కదుపుతూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. వయసు మీద పడుతున్నా రాజకీయంలో పటుత్వం కోల్పోని గురునాథ్‌రెడ్డి ఊహించిన విధంగానే రేవంత్‌రెడ్డికి సన్నిహితంగా మారారు. ఈ క్రమంలో శుక్రవారం కొడంగల్‌లో రేవంత్, గురునాథ్ బేటీ బీఆర్ఎస్ వర్గాల్లో కలకలం సృష్టించింది. గురునాథ్‌రెడ్డికి దౌల్తాబాద్, కొడంగల్ మండలాల్లో మంచి పట్టుంది. మిగిలిన మండలాల్లో కూడా అనుచరగణం ఉన్నా ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి వారందరినీ తనవైపు తిప్పుకొన్నారు. రేవంత్‌రెడ్డి ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే సస్పెన్స్‌కు దాదాపు తెర పడుతోందని భావిస్తున్నారు. తప్పనిసరిగా ఆయన కొడంగల్ నుంచే పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గురునాథ్‌రెడ్డిని త్వరలో పార్టీలో చేర్చుకుంటారని పార్టీవర్గాలు అంటున్నాయి. ఒకవేళ గురునాథ్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి పోటీ చేస్తానంటే రేవంత్ మరో స్థానాన్ని ఎంచుకోవచ్చని భావిస్తున్నారు.



# కీసరగుట్ట బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

- -రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి
- -భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
- -ఫిబ్రవరి 16వ తేదీ నుంచి 21వరకు బ్రహ్మోత్సవాలు
- -ఆన్‌లైన్ టికెట్ల ద్వారా శ్రీరామలింగేశ్వరస్వామి రూ.2వేలకు..నలుగురికి దర్శన అవకాశం
- -కలెక్టరేట్‌లో జరిగిన బ్రహ్మోత్సవాల సమీక్షా సమావేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 27, ప్రభాతవార్త**

కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను ఈ సారి వైభవంగ నిర్వహించాలని, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించటానికి అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి సూచించారు. కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి దర్శనాలు ఆన్‌లైన్ బుకింగ్ టికెట్ల ద్వారా కూడ దర్శన సౌకర్యం కల్పించటం జరిగిందన్నారు. ఫిబ్రవరి 16వ తేదీ నుంచి 21వరకు కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హరీశ్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్బంగ కీసరగుట్ట బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సందర్బంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగ సందర్బంగ కీసరగుట్టకు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నుంచే కాకుండ హైదరాబాద్ జిల్లాకు చేరువలో ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఉపవాస దీక్షలు విడిచేందుకు వచ్చె భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ అధికారులు అందరు బాధ్యతాయుతంగ వ్యవరించి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఫిబ్రవరి 16వ తేదీ నుంచి 21 వరకు జాతర ఉత్సవాలు, 18న మహాశివరాత్రి పండుగ రోజున అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉంటుందని మంత్రి అన్నారు. జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో ఉండి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సారి స్వామివారిని దర్శించుకోవటానికి ఆన్‌లైన్‌లో బుకింగ్ ద్వారా టికెట్లను 2వేల రూపాయలుకు నలుగురు వెళ్లటానికి అవకాశం ఉంటుందన్నారు. భక్తులు శ్రీరామలింగేశ్వరస్వామికి కానుకలు,డబ్బులు సమర్పించేందుకు ఆన్‌లైన్‌లో పేమెంట్ (గూగుల్‌పే,ఫోన్‌పే,పేటిఎం) వాటి ద్వారా అందజేయవచ్చన్నారు. ఈ నెల 16నుంచి 21వ తేదీ వరకు ఎలాంటి పాసులు అనుమతించరని, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు వస్తే తప్పకుండ వారికి సంబంధించి గుర్తింపుకార్డులు చూపిస్తేనే దర్శనానికి అనుమతించటం జరుగుతుందన్నారు. ఈ విషయంలో అధికారులు జాగ్రత్తలు వహించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగ పెద్ద ఎత్తున మహాశివరాత్రి సందర్భంగ బ్రహ్మోత్సవాలను ఘనంగ నిర్వహించేలా చూడాలని అధికారులను మంత్రి మల్లారెడ్డి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ కీసరగుట్ట బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ లోటుపాట్లు లేకుండ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ జాతరకు సంబంధించి నోడల్ అధికారిగ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య వ్యవరిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. జాతర రోజుల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరిశుభ్రతకు ఎప్పటికపుడు శానిటేషన్ పనులను నిర్వహించటంతో పాటు ఎక్కడ కూడ అపరిశుభ్రత లేకుండ అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఫుడ్‌సేఫ్టీ అధికారులు, పోలీసులు తమ విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. విద్యుత్ సమస్య తలెత్తకుండ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రానున్నందున ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండ ఆలయ పరిసరాలలో అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైరింజన్ అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్ఓ లింగ్యానాయక్, కీసర ఆర్డీఓ రవి, కీసరగుట్ట ఆలయ చైర్మన్ రమేశ్‌శర్మ, ఆలయ ఈఓ సుధాకర్‌రెడ్డి, కీసర సర్పంచు మాధురి, ఆలయ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కీసరగుట్ట బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్రమంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న కలెక్టర్ హరీశ్, అదనపు కలెక్టర్లు, చైర్మన్, డిఆర్ఓ,ఆర్డీఓ, తదితరులు

# ఆమరణ నిరాహార దీక్ష భగ్నం



షాబాద్ పోలీస్‌స్టేషన్‌లో చందన్‌వెల్లి భూనిర్వాసితులతో మాట్లాడుతున్న అఖిలపక్షం నాయకులు

**షాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :**

చందన్‌వెల్లి నిర్వాసితులు చేపట్టిన అమరణ నిరాహర దీక్షను పోలీసులు భగ్నం చేశారు. శుక్రవారం ఉదయం నిర్వాసితులు దీక్ష శిబిరానికి రాగానే పోలీసులు దీక్షకు అనుమతి లేదంటూ రైతులను అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారు అక్కడ కూడా దీక్షను విరమించేది లేదంటూ దీక్షలోనే పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న విపక్షాల నాయకులు వారితో, ఆర్డీవోతో సంప్రదింపులు జరిపారు. త్వరలోనే సమావేశం నిర్వహించి, సమస్యను పరిష్కరిస్తామని, నచ్చజెప్పి నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు.కార్యక్రమంలో నిర్వాసితుల సంఘం అధ్యక్షులు నీరటి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి భీంభరత్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, బీఎస్పీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి విజయ్, ఆర్య ఉన్నారు.

# జిల్లాలో 25 స్కూల్స్‌లో పనులు పూర్తి

## -మన ఊరు-మన బడి ప్రారంభోత్సవాలకు సిద్ధం

## -మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరీశ్, అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, డిఇఓ విజయకుమారి, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 27, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు మన ఊరు-మన బడికి సంబంధించి ఎంపిక చేసిన 25 పాఠశాలలో పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ హరీశ్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మన ఊరు-మన బడిపై నిర్వహించగ జిల్లా కలెక్టర్ హరీశ్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలో మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని 30పాఠశాలలను ఎంపిక చేయగ అందులో 25పాఠశాలలో అన్ని వసతులు కల్పించి ప్రారంభోత్సవానికి సిద్దం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సూచనల మేరకు పాఠశాలల్లో ఎక్కడ కూడ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండ పనులు పూర్తి చేశామని అన్నారు. అలాగే మిగతా 5పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించటానికి పనుల పూర్తికి కృషి జరగుతుందన్నారు. ఇప్పటికే సంబంధిత అధికారులకు పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశామని, త్వరలోనే ఆ పనులు పూర్తి అవుతాయని కలెక్టర్ వివరించారు. ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులకు సంబంధించి ఇప్పటికే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని ఆ ప్రక్రియ కూడ వేగవంతంగ జరుగుతుందని కలెక్టర్ హరీశ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# గంగ్వార్‌లో బొడ్రాయి ప్రతిష్టాపన

**బషీరాబాద్,జనవరి 27,ప్రభాతవార్త:**

బషీరాబాద్ మండల పరిధిలోని గంగ్వార్ గ్రామంలో శుక్రవారం నాడు బొడ్రాయిని ప్రతిష్టించారు.ఈ కార్యక్రమాన్ని తిరుమల తిరుపతి వేద పండితుల మంత్రోచ్చరణాలతో మహాయాగం నిర్వహించిన అనంతరం బొడ్రాయిని ప్రతిష్టించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ దేవత ఆలయానికి గ్రామ ప్రజలంతా బోనాలతో బయలుదేరి నైవేద్యాలు సమర్పించి వారి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ఆదర్శవంతమైన మున్సిపాల్టీగా పోచారం : మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 27, ప్రభాతవార్త:**


రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాల్టీగా పోచారం మున్సిపాల్టి దీనదినాభివృద్ధి చెందుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్. మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాల్టిలో దాదాపు 60 లక్షల నిధులతో ఆధునాతన హంగులతో నిర్మించిన మున్సిపాల్టి సమావేశపు హాలు ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. ఈ సందర్బంగా మంత్రి మల్లారెడ్డి పాల్గొని శిలాఫలకం ఆవిష్కరించి సమావేశపు హాలును ప్రారంభించారు. అనంతరం సమావేశపు హాలులో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులతో సమావేశమై మాట్లాడుతూ దాదాపు మూడు సంవత్సరాల కాలంలో దాదాపు 30 కోట్ల నిధులతో పోచారం మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. మున్సిపాల్టికి పలు రంగాల్లో రాష్ట్ర స్థాయిలో పలు అవార్డులు లభించినట్లు ఈ సందర్బంగా మంత్రి గుర్తు చేశారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లతోపాటు కౌన్సిలర్లు, అధికారులు కలిసికట్టుగా పనిచేసి మరింత మంచిపేరుకు మున్సిపాల్టికి తేవాలని కోరారు. ఈ సందర్బంగా మున్సిపల్ పాలక వర్గం పదవీ బాధ్యతలు చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా సభ్యుల సమక్షంలో మంత్రి మల్లారెడ్డి కేక్ కట్ చేసి సంబరాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ ఎ. సురేశ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దయాకర్ రెడ్డి, మేనేజర్ నర్సింహులు, మున్సిపల్ కౌన్సిలర్లు జి. మహేశ్ కురుమ, నర్రీ ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, ఎ. శైలజ, బి.హేమ, మెట్టు బాల్ రెడ్డి, నల్లవెల్లి లక్ష్మి, బద్దం మమత, ఎస్. సుధాలక్ష్మి, రవీందర్, అబ్బవతి సరిత, మోటుపల్లి పోచమ్మ, సామల శ్రీలతరెడ్డి, బి. హరిప్రసాద్‌రావు, కో ఆప్షన్ సభ్యులు ఎండీ. అక్రం అలీ, దాసరి శంకర్ బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్ కురుమ, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులు బి. జగన్‌మోహన్ రెడ్డి, అబ్బవతి నర్సింహ, మోటుపల్లి శ్రీనివాస్, నర్రీ కాశయ్య తదితరులు పాల్గొన్నారు.



పోచారం మున్సిపల్ సమావేశపు హాలును శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభోత్సవం చేస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి తదితరులు.

# కళ్యాణం....కమనీయం

- -భారీగా తరలివచ్చిన భక్తులు
- -కళ్యాణానికి హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, జడ్పి వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, గోలి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి అనితవిజయ్



కళ్యాణంలో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్



స్వామివార్లకు వడి బియ్యం పోస్తున్న సర్పంచ్ గోదాదేవిసత్యం

**ఆమనగల్లు, జనవరి27, ప్రభాతవార్త:**

ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో అలివేలు మంగా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. జనవరి 26న మొదలైన బ్రహ్మోత్సవాలు 30వ తేది వరకు కొనసాగనున్నాయి. ప్రతి ఏడాది లాగే ఈఏడాది ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేశారు. గ్రామ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం, ఆలయ చైర్మన్ సింగిని శ్రీనివాస్, ఆలయ వ్యవస్థాపక ట్రస్టీ కోట్ల జగన్ మోహన్‌ల ఆధ్వర్యంలో బ్రహోత్సవాలకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగానే రెండవరోజు గురువారం స్వామివార్ల కళ్యాణాన్ని జరిపించారు. ఆలయం వెలుపల కళ్యాణ వేదికను ఏర్పాటు చేసి పుష్పాలతో అందంగా తీర్చిదిద్దగా, కళ్యాణమండపం శోభాయమానంగా దర్శనమిచ్చింది. ఆలయ ప్రధాన పూజారి నవీన్‌శర్మ వేదపండితులు గూడా మురళీకృష్ణల మంత్రోచ్చరణల మధ్య భాజాభజంత్రీలతో స్వామివార్ల కళ్యాణ ఘట్టాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. పద్మావతి అమ్మవారి మెడలో స్వామివారు మంగళ సూత్రం కట్టించి పెళ్లి తతంగాన్ని ఘనంగా ముగించారు. గ్రామ సర్పంచ్ గోదాదేవి సత్యంతో కలిసి గ్రామ మహిళా భక్తులు అమ్మవారికి సంప్రదాయ పద్దతిలో వడిబియ్యం పోశారు. కళ్యాణాన్ని తిలకించేందుకు గ్రామ ప్రజలతోపాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి ఆలయానికి తరలిరావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు క్రిక్కిరిసిపోయాయి. ఆలయ సంప్రదాయం ప్రకారం గ్రామ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం, ఆలయ చైర్మన్ సింగిని శ్రీనివాస్, ఆలయ వ్యవస్థాపక ట్రస్టీ కోట్ల జగన్ మోహన్‌లు నూతన వస్త్రాలతో ముస్తాబు చేసిన స్వామివార్ల విగ్రహాలను కళ్యాణమండపానికి ఊరేగింపుగా తీసుకురాగా భక్తులు వారిని అనుసరిస్తూ గోవింద నామస్మరణం చేశారు. వేద పండితులు దాదాపు గంటన్నర పాటు వివాహ తంతు జరిపించడంతో భక్తులు భక్తి పారవశ్యంలో పులకించిపోయారు. కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి అనితవిజయ్, వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి, కడ్తాల్ జడ్పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల పొనుగోటి అర్జున్ రావులు హాజరై కళ్యాణంలో ఉత్సవాలను తిలకించారు. కాగా స్వామివార్ల కళ్యాణానికి తరలివచ్చిన భక్తులకు ఉత్సవ నిర్వహకులు అన్నదానం చేశారు. బ్రహ్మోత్సవాల సంధర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది.

### మంబాపూర్‌లో యువకుడి బలవన్మరణం : ఎస్ఐ అబ్దుల్ రవూఫ్

**పెద్దేముల్, జనవరి 27, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం... బంటారం మండలం సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి క్రిష్టయ్య కుమారుడు నాగభూషణం అలియాస్ అప్పి ( 32), పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన గొబ్బురు నారాయణమ్మ, గొబ్బురు రాములు కూతురు శ్రీలతను వివాహం చేసుకొని ఇళ్ళరికం వచ్చాడు. వివాహం అయినప్పటి నుంచి అప్పి మంబాపూర్ గ్రామంలోనే ఉంటు మేస్త్రి పనులు చేసుకునేవాడు. ఈ క్రమంలో శుక్రవారం అప్పి వాళ్ళ మామ రాములు ఇంటి కూలిపనులకు వెళ్ళగా, అతడి బార్య శ్రీలత, అత్త నారాయణమ్మ నారు పెట్టడానికి వెళ్ళారు. ఉదయం 11.00 గంటల సమయంలో అప్పి మద్యం తాగి వచ్చి ఇంటి తలుపులు వేసుకొని లోపలి నుంచి గడియ వేసుకున్నాడు, మద్యాహ్న భోజనానికి వచ్చిన రాములు ఇంటి తలుపులు తట్టగా లోపలి నుంచి గడియ వేసుకోవడంతో అనుమానం వచ్చి కిటికి గుండా చూడగా తన అల్లుడు అప్పి ఇంట్లో ఉరెసుకున్నాడు. ఇంటి పక్కల వారి సాయంతో తలుపులను గునపంతో తీసి ఇంట్లోకి వెళ్ళి చూడగా అప్పటికే అప్పి మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అప్పి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి బార్య, ఓ కుమారుడు ఉన్నాడు. మృతుడి భార్య శ్రీలత పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కంటి వెలుగుకు విశేష స్పందన

### -వైద్య సిబ్బంది సేవలను అభినందించిన సర్పంచ్



నందిగామ ఒకటవ వార్డులో కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్

**నందిగామ జనవరి27,ప్రభాతవార్త :**
ఆరోగ్య తెలంగాణలో భాగంగా సిఎం కెసిఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగుకు ప్రజలనుండి విశేష స్పందన లభించడం పట్ల సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నందిగామలో గత 8 రోజుల నుండి కోనసాగుతున్న కంటి వెలుగు కేంద్రాన్ని గ్రామంలోని 1వ.వార్డులో ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.18 సంవత్స రాలు నిండిన వారంత పరీక్షలు చెయించుకోవచ్చాన్నారు.కంటి వెలుగు విజయవంతానికి తోడ్పాటునందిస్తున్న వైద్య సిబ్బందిని ఆవవర్కర్లల సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెక్కోండ కుమార్ గౌడ్,క్యాంప్ ఇంచార్జ్ డాక్టర్ భరత్,ఎఎన్ఎంలు స్వరూప, సునిత,మాజీ ఎంపిటిసి దామోదర్ రెడ్డి,బుర్రి కృష్ణా రెడ్డి,పెంటా రెడ్డి, నారాయణ రెడ్డి,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బుడగజంగాలు ఆర్థికంగా ఎదగాలి

### -డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి



**చౌడాపూర్ జనవరి27,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని బురెడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బుడగ జంగాల కమ్యూనిటీ భవనాన్ని డిసిసిబి చైర్మన్ బుయ్యన్ని మనోహర్ రెడ్డి ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ...బుడగజంగాలు ఆర్థికంగా ఎదగాలని,అన్ని రంగాల్లో రాణిసూనత ఉన్నత స్థాయిలో బుడగ జంగాలు ఉండాలని,బుడగ జంగాల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,శివ కుమార్, శ్రీనివాస్ రెడ్డి,నర్సింలు,యాదయ్య,అశోక్,పాల్గొన్నారు.

## ముగిసిన మైనార్టీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూ తీసుకుంటున్న అధికారులు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 27,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలో నిర్వహించిన మైనారిటి కార్పోరేషన్ ఇంటర్వ్యూలు శుక్రవారం ముగిశాయి. మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన మైనారిటి కార్పోరేషన్ ద్వార మంజురు అయిన 5యూనిట్లకు 163మంది ఆన్‌లైన్‌లో ధరకాస్తు చేసుకున్నట్లు ఎంపిడిఒ మహెష్‌బాబు తెలిపారు. ఇందులో 102మంది ఇంటర్వ్యూలకు హజరైనట్లు ఆయన వివరించారు. ఇంటర్వ్యూలకు హాజరైన వారి వివరాలను సంబంధిత అధికారులకు పంపనున్నట్లు ఆయన పెర్కోన్నారు.కార్యక్రమంలో ఎంపిఒ విజయ్‌కుమార్‌పాల్, ఏపిఎం రామ స్వామి, ఏపిజివిబి మెనేజర్ సుధీర్, ఎస్‌బీఐ మెనేజర్ హెమలత పాల్గొన్నారు.

## ప్రారంభమైన గుర్రంపల్లి జాతర

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 27,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి గ్రామంలో శుక్రవారం నుంచి జాతర ప్రారంబమైంది. గుర్రం పీర్ వద్ద నిర్వహిస్తున్న జాతర కార్యక్రమంలో బాగంగ శుక్రవారం గంధం అలంకరణ, శనివారం దీప దూప అలంకరణ, ఆదివారం కందూరు, సోమవారం భజనల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు, నిర్వహకులు తెలిపారు. ఈ జాతర కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు భక్తులు పాల్గోని గుర్రం పీర్ దర్శించుకుని మొక్కలు చెల్లించుకోవాలని వారు కోరారు.

## జాతరను సందర్శించిన అధికారులు



జాతరలో హుండి ఏర్పాటు చేసి సీజ్ చేస్తున్న అధికారులు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 27,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి జాతరను శుక్రవారం మండల అధికారులు సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతర ఎలాంటి అవాంచనీయ సంఘటన జరగకుండ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగజెసె పనులు చేయవద్దని సూచించారు. గ్రామస్తులు అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని తెలిపారు. అనంతరం గుర్రంపీర్ వద్ద హుండి ఏర్పాటు చేసి సీజ్ చేశారు. జాతర అనంతరం సీజ్ చేసిన హుండి ఓపెన్ చేయనున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మహెష్‌బాబు, తహసీల్దారు విజయ్‌కుమార్, ఏపిఎం రామస్వామి, ఎస్ఐ సక్రం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### అనుమానాస్పద మృతిని హత్యగా నిర్ధారించిన పోలీసులు

**చౌడపూర్ జనవరి27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మరికల్ గ్రామపంచాయతీ ,అంతంపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల నర్సింలు 14-9-2022న అనుమాస్పద మృతి చెందాడు.మృతుడి అల్లుడు బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారాణ చేపట్టిన మహబూబ్‌నగర్ సిఐ రాజేశ్వర్ గౌడ్,నవాపేట్ ఎస్సై పురుషోత్తం బృందం, పరిశోదనలో మృతుడు హత్య చేయబడ్డారని గుర్తించి.నిందితులు రాజశేఖర్,చెన్నమ్మ,రాములను శుక్రవారం అరెస్టు చేసి పరిగి కోర్డులో హాజరుపరిచారు.వివరాల ప్రకారం చెన్నమ్మ భర్త చనిపోయినప్పటి నుంచి మృతుడు అక్రమ సంబంధాలు పెట్టుకున్నాడని చెన్నమ్మ కొడుకు రాజశేఖర్ మృతుడితో పలుమార్లు చెప్పిన వినలేదని,పథకం ప్రకారం నిద్రిస్తు న్న నర్సింలును ఇద్దరు కలిసి కొట్టి,గొంతు నులిమి చంపి, గ్రామస్తులకు అనారోగ్యంతో చనిపోయాడని నమ్మించి అంత్యక్రియలు చేశారు.వారికి సహకరించిన రాములును కూడా నిందితుడిగా గుర్తించి కేసు నమోదు చేసి కోర్డులో హాజరుపర్చగా,నిందితులకు రిమాండ్ విధించారని పోలీసులు వెల్లడించారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్, జనవరి 27, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ శంకుస్థాపన చేశారు. మున్సిపల్ పరిధిలోని ఫరూఖ్‌నగర్లఒ రూ50లక్షలతో షాదీఖాన, రూ.20లక్షలతో పపీర్ల మసీద్ వద్ద అంతర్గత మురుగు కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 1.05 కోట్లతో న్యూసిటీ కాలనీ వరద కాలువ పనునలకు ఎమ్మెల్యే అంజయ్యయావ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... షాద్‌నగర్ మున్సిపల్‌ను అన్ని విధాలు అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని అన్నారు. పల్లెలు పట్టణాలు అభివృద్ధి చెందితేనే కాద రాష్ట్రమైన, దేశమైన అభివృద్ధి చెందుతుంది అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహాకారంతో షాద్‌నగర్, కొత్తూరు మున్సిపాలిటీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కోసం అవసరమైన నిధులు సహితం విడుదల చేయిస్తున్నామని అన్నారు.

అదేవిధంగా షాద్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో 15 మంది రైతులకు మంజూరైన 70లక్షల ఋణాలను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చేతుల మీదుగా పంపినీ చేయించారు. అనంతరం రైతులకు, ఖాతాదారులకు ఆర్థిక అక్షరాస్యత,డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

## నిబంధనల మేరకే పది విద్యార్థులకు తరగతులు

### -ట్రస్మ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ టి. వెంకటయ్య



విలేకరులతో మాట్లాడుతున్న ట్రస్మ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి టి. వెంకటయ్య

**ఆమనగల్లు, జనవరి27, ప్రభాతవార్త:**
ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను అనుసరించే పదవ తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నాయని ట్రస్మ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ టి. వెంకటయ్య అన్నారు. తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 30న జారీ చేసిన ఎస్‌సిఈఆర్‌టి ఆర్‌సి నెం 185/ ఈవిఎల్/ టిఎస్‌ఈఆర్టి/ 2021 జీవో ప్రకారం కేవలం పదవతరగతి విద్యార్థులకు ప్రిపరేషన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన వెళ్ళడించారు. ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం ట్రస్మ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలె నిరంజన్, ట్రస్మ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చుక్క అల్లాజిగౌడ్, ట్రస్మ ఆమనగల్లు డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోలి శ్రీనివాస్‌లతో కలిసి వెంకటయ్య స్థానిక విలేకరులతో మాట్లాడారు. బడ్జెట్ ప్రైవేటు పాఠశాలలు లాభాపేక్ష లేకుండా, ఎన్నో ఆర్థిక ఒడిదుడుకులకు గురవుతూ పాఠశాలలను నడుపుతూ విద్యాభోదన చేస్తున్నాయన్నారు. బడ్జెట్ పాఠశాలలో పేద, మధ్య తరగతి విద్యార్థులే అధికంగా చదువుకుంటున్నారని వారి ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు బడ్జెట్ పాఠశాలలు ఎంతో శ్రమకు ఓరుస్తున్నాయని వివరించారు. కాగా జనవరి 22 ఆదివారం రోజు ఆమనగల్లు పట్టణంలో రెండు, మూడు పాఠశాలలు పదవతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండగా స్థానిక ఏబివిపి నాయకులు తరగతులను అడ్డుకుని విద్యార్థులను బయటకు పంపించి వేయడాన్ని ట్రస్మ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వ నిబంధనల మేరకే విద్యార్థులకు తరగతులు నిర్వహించారని వీటిలో విద్యార్థులపై ఎటువంటి ఒత్తిడి లేదన్నది గుర్తుంచుకోవాలని సూచించారు. అలాగే దీనిపై ఏబివిపి శ్రేణులు స్థానిక ఎంఈఓపై ఒత్తిడి తెస్తూ అసత్య అరోపణలు చేస్తూ ప్రైవేటు పాఠశాలలపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం సబబుకాదన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నామని ఏబివిపి గుర్తుం చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జె. ఆంజనేయులు, వర్కాల రమణారెడ్డి, అవ్వారి శివలింగం, కోట్ల వెంకటేశ్, మహమూద్, వెంకన్నగౌడ్ ఉన్నారు.

## ఘనంగా స్వయంభు శివాలయ ప్రథమ వార్షికోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ

### -ఆలయ అభివృద్ధికి 10లక్షలు విరాళం ప్రకటించిన ఐక్యత రాఘవేందర్‌రెడ్డి



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

**మాడ్గుల,జనవరి27,ప్రభాతవార్త:-**
మాడ్గుల మండల కేంద్రంలో స్వయంభు శివాలయ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమానికి మహబుబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారయణరెడ్డి,కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్‌లు పాల్గోని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ చింతనను అలవర్చుకోవాలని అన్నారు.భక్తి మార్గం మనుషులకు ముక్తిమార్గం కలుగుతుందని తెలిపారు.ఆలయంలో భక్తులు ప్రదక్షణాలు చేయాడానికి 10లక్షల నిధులతో సిసి రోడ్డుకు నిధులు మంజూరు చేసి ప్రోసిడింగ్‌ను ఆలయ చైర్మెన్ సూదిని పద్మారెడ్డికి అందజేశారు.వార్షోకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమెల్సీ, ఎమ్మెల్మేలతోపాటు ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేంద్‌రెడ్డి,వైయస్ఆర్‌టిపి నాయకులు చీమర్ల అర్జున్‌రెడ్డిలను కమిటీ సభ్యులు శాలువలతో ఘనంగా సన్మానిచారు.ఆలయానికి సుంకిరెడ్డి రాఘవేంద్‌రెడ్డి ఆలయ అభివృద్దికి 10 లక్షలు విరాళం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ సూదిని పద్మారెడ్డి,మనోహార్‌రెడ్డి,సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్,నాయకులు సూదిని పట్టాభి నారయణరెడ్డి, బత్తుల శ్రీనివాస్‌రెడ్డి,పిఎసిఎస్ మాజీ చైర్మెన్ బొజ్జ మోహన్‌రెడ్డి,కల్లు ముత్యంరెడ్డి,జల్లెళ్ల రమేష్,టీఆర్ఎస్ నాయకులు మస్న విష్ణునేత,వడ్డే కృష్ణ, అన్నేపాక మహేష్,చిక్కుడు జంగయ్య,మడ్డెల యాదయ్య,వరికుప్పల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం



**తలకొండపల్లి జనవరి27,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి దేవాలయంలో శుక్రవారం చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఐకత్య ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ ,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,జడ్పిటిసి పద్మ నర్సింహా,తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండల గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరారు.పూజ కార్యక్రమంలో చలిచీమల మల్లేష్, నర్సింహా,యాదయ్య,మధు,శ్రీను,చెన్నకేశవ స్వామి భక్త బృందం,పాల్గొన్నారు.

## కేజీబీవీలో ప్రారంభమైన కరాటే శిక్షణ



కరాటే శిక్షణ ఇస్తున్న దృశ్యం

**కొత్తూర్, జనవరి 27, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల ఆత్మరక్షణ కోసం కరాటే విద్యాబోధనను అమలు చేయాలంటూ విద్యాశాఖ అధికారులు జారీచేసిన ఆదేశాల మేరకు శుక్రవారం నుండి కొత్తూర్ పురపాలక కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో కరాటే శిక్షణను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జపాన్ కరాటే అసోసియేషన్ ఫోటో ఖాన్ కరాటే మాస్టర్ శివక్రిష్ణగౌడ్, కేజీబీవీ స్కూల్ ప్రత్యేకాధికారి శారదాప్రియాంక పాల్గొన్నారు. 2017-18 నుంచి 2019-20 విద్య సంవత్సరం వరకు ఇందుకోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. ఆ తర్వాత కరోనా రావడంతో గత మూడేళ్లుగా అమలు చేయడం లేదు. అయితే తాజాగా విద్యార్థినులు పోకిరిల ఆగడాలు, వేధింపులు నుంచి తమను తాము రక్షించుకోవడంలో ఆత్మరక్షణకై కరాటే శిక్షణ యొక్క ప్రాధాన్యతను గుర్తించిన విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాఠశాల స్థాయి నుండే ఆత్మరక్షన కరాటే విద్యలో శిక్షణ ఇచ్చేలా చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు రూ.5వేలను కేటాయించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో నెలరోజుల పాటు ఈప్రత్యేక శిక్షణను ఇవ్వనున్నారు. ఈసందర్భంగా కరాటే మాస్టర్ శివ కృష్ణగౌడ్ మాట్లాడుతూ.... కరాటే విద్య నేర్చుకుంటే ఆత్మరక్షణ అలవడడంతో పాటు ఆత్మ విశ్వాసం కూడా పెంపొందుతుందన్నారు. ఈ కరాటే శిక్షణను నెలరోజుల పాటే కాకుండా సంవత్సరం మొత్తం కొనసాగించాలని, ఇందుకోసం అవసరమైన నిధులను పూర్తిగా కేటాయించి అరు్హలైన కరాటే శిక్షకులను నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### యువత క్రీడల్లో రాణించాలి : ఉపాధ్యాయుడు రమేష్, స్వామి

**కుల్కచర్ల, జనవరి27, ప్రభాతవార్త :** విద్యార్థులు,యువత క్రీడల పట్ల మక్కువ వహించి రాణించాలని ఉపాధ్యాయుడు రమేష్,కుమ్మరి స్వామి అన్నారు.శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కోస్గిపట్టణంలో జరిగిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రథమ స్థానం సాదించి పథకాలు పొందారు.ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక ధారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరచి పతకాలు సాదించినందుకు గాను పలువురు ప్రముఖులు వారికి అభినందనలు తెలియజేశారు

## సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే.

**షాద్‌నగర్, జనవరి 27, (ప్రభాతవార్త) :**
ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అందజేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. టీచర్స్ కాలనీకి చెందిన మాచమోని శ్రీనివాస్‌కు రూ.80వేలు, యాదవ కాలనీకి చెందిన దండు స్వరూప రూ.40వేలు, రతన్ కాలనీకి చెందిన అంగోత్ శ్రీనుకు రూ.60వేలు, గుండుగేరికి చెందిన గుండు కృష్ణయ్యకు రూ.18 500, పండ్ల నర్సింలుకు రూ.30వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకున్న నీరుపేదలందరికీ సహాయ నిధి అందేవిధంగా చూస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఓ వరంలా మారిందని, మెరుగైన వైద్యం చేయించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అనానరు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్ వైస్ చైర్మన్ నటరాజన్, సీనియర్ నాకుడు శ్రీశైలంగౌడ్, పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలకు ప్రణాళిక ప్రకారం సిద్ధం కావాలి

**షాద్‌నగర్, జనవరి 27, (ప్రభాతవార్త) :**
పట్టణంలోని ఠాగూర్ స్కూల్‌లో పరీక్ష పే చర్చ అనే కార్యక్రమాన్ని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ప్యాట ఆశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య తదితర బీజేపీ నాయకులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ సమాక్షంలో విద్యార్థులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వర్చువల్‌గా మాట్లాడుతూ... పరీక్షలపై ఎలాంటి భయాన్ని పెట్టుకోవద్దని, ఒత్తిడిని అధిగమించేలా ప్రణాళికలు చేసుకొని విజయం పొందాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ఫోన్‌లకు ఎడిక్ట్ అవ్వకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ పరీక్షలకు సిద్దమవ్వాలని అన్నారు. అదేవిధంగా షాద్‌నగర్ నియోజకవర్గ బీజేపీ ఇంఛార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.... పరీక్షల సమయం తక్కువగా ఉండటంతో ఓ ప్రణాళిక బద్దంగా పరీక్షలకు సిద్దమైతే విజయం సాధించవచ్చు అని అన్నారు. విద్యార్థులకు రాబోయే రోజులు ఎంతో ముఖ్యమైవని అన్నారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను తీసుకొచ్చి విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు హన్మంత్ పాండురంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మలిపెద్ది వివేక్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సూచనలు సలహాలు ఇస్తున్న శ్రీవర్ధన్‌రెడ్డి

## 135 మందికి కంటి పరీక్షలు



మంగళపల్లిలో కంటి పరీక్షలు చేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది

**ఆమనగల్లు, జనవరి27, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలంలోని మంగళపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరానికి విశేష స్పందన లభిస్తుంది. జనవరి 23 నుండి మంగళపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభమైంది. శుక్రవారం నాల్గువ రోజు శిబిరంలో 135 మంది పాల్గొని కంటి పరీక్షలను వినియోగించుకున్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పార్కిసితిత్ నరేందర్, క్యాంపు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంజుల దేవి, క్యాంపు కోఆర్డినేటర్ తిరుపతిరెడ్డిల పర్యవేక్షణలో కంటి వైద్య నిపుణులు నవీన్ ప్రజలకు కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి రీడింగ్ అద్దాలు, మందులు ఉచితంగా అందజేస్తున్నారు. కాగా నాలుగు రోజులకు గాను మంగళపల్లి క్యాంపులో 601 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

## బిజెపి గ్రామ స్థాయి బూత్ కమిటీ ఎన్నిక...



బూత్‌స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు.

**షాద్‌నగర్, జనవరి 27, (ప్రభాతవార్త) :**
ఫరూఖ్‌నగర్ మండలంలోని కిషన్‌నగర్ గ్రామంలో బీజేపీ గ్రామ స్థాయి బూత్ కమిటీని ఎన్నుకున్నారు. గురువారం రాత్రి ఆ పార్టీ మండల అధ్యక్షుడు దొడల వెంకటేష్ ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు విఠ్యాల నర్సింహా ఆధ్యక్షతన 191 పోలింగ్ బూత్ సమావేశం నిర్వహించి అనంతరం నూతన కమిటీని పూర్తిస్థాయిలో నియమించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్‌గుప్త, ఎస్సీ మోర్చా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ఎంకనోళ్ల వెంకటేష్, బీజేపీ నాయకుడు కృష్ణ, ఆంజనేయులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డును అందుకున్న ఏపీఎం శిరీష



కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఏపీఎం శిరీష

**యాచారం, జనవరి 27 ప్రభాతవార్త**
యాచారం మండల ఏపీఎం శిరీష ఉత్తమ అవార్డును గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో కలెక్టర్ అమోయ్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తన వంతు ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు. తన సేవలను గుర్తించి ఉత్తమ అవార్డు అందించినందుకు గాను కలెక్టర్, ప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

### మత్స్యశాఖ సొసైటీ నిర్మాణం కోసం బిఎన్‌రెడ్డి ట్రస్టు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న శేఖర్‌రెడ్డి

**యాచారం, జనవరి 27 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామ ముదిరాజ్ యువజన సంఘం, మత్స్యశాఖ సొసైటీ ఏర్పాటు కోసం బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డి శుక్రవారం లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సంఘ సభ్యులు మాట్లాడుతూ సొసైటీ ఏర్పాటు కోసం ఆర్థిక సహాయం అందించిన శేఖర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్, వార్డు సభ్యులు మేకం శంకర్, కుల పెద్దలు పాల్గొన్నారు.

### కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన డిప్యూటీ డిఎంహెచ్‌వో

**యాచారం, జనవరి 27 ప్రభాతవార్త**
మండలంలోని ధర్మన్నగూడెం, యాచారంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను శుక్రవారం డిప్యూటీ డిఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు పరిశీలించారు. వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కంటి పరీక్షలకు హాజరైన రోగుల సమస్యలను ఆయన తెలుసుకున్నారు. యాచారంలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరంలో శుక్రవారం 121 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 33 మందికి కళ్లద్దాలను అందజేసేందుకు గుర్తించారు.

## లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కులు అందజేత



**తలకొండపల్లి జనవరి27,ప్రభాతవార్త :**
సిఎం సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగ పడుతుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని మెదకల్‌పల్లి వై.చెన్నయ్యకు మంజూరైన 60వేల రూపాయలను సిఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపదలో ఉన్న ప్రతి ఒక నిరుపేద ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని చెన్నారం గ్రామానికి చెందిన రాత్లావత్ బుజ్జికి 16వేల రూపాయలు,అందుగుల పెంటమ్మకి 16వేల రూపాయలు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కును బాధితులకు ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిపి రెడ్డి స్వప్నభాస్కర్ రెడ్డి,వార్డు మెంబర్ చందు నాయక్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అందుగుల రాములు,ఈదుప్ రెడ్డి,నర్సింహా, రాములు,వెంకటయ్య,శ్రీను,కృష్ణయ్య,జంగయ్య,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

